జగనన్నకు చెబుదాంకు 205 వినతులు

ధాన్యం సేకరణ పై ప్రత్యేకాధికారులు తనిఖీలు చేయాలి

సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్

వివిశాలాంధ్ర-విజయనగరం, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతుల స్వీకరణ కార్యక్రమాన్ని సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్, ఆధ్వర్యంలో నిర్వహించారు. విజయనగరం ఆర్.డి.ఓ సూర్య కళ డిప్యూటీ కలెక్టర్లు డి. వెంకటేశ్వర రావు, బి.సుదర్శన దొర, రాజేశ్వరి, సుమబాల, సుధారాణి, తదితరులు వినతులు స్వీకరించి సంబంధిత అధికారులకు వాటి పరిష్కారం కోసం పంపించారు. జగనన్నకు చెబుదాంకు మొత్తం 205 వినతులు అందగా వీటిలో అత్యధికంగా రెవిన్యూ శాఖకు సంబంధించి 134, డి.ఆర్.డి.ఏ.కు 23, గ్రామ, వార్డు సచివాలయాల విభాగానికి 18, జిల్లా పంచాయతీ శాఖకు 10 చొప్పున , గృహనిర్మాణ శాఖకు 08, మునిసిపల్ శాఖకు 04, వైద్య ఆరోగ్య శాఖకు 04, చొప్పున వినతులు అందా యి. ఆయా శాఖలకు అందిన వినతులను సకాలంలో అర్జీదారుల సంతృప్తి మేరకు పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

ధాన్యం కొనుగోళ్ళ పై దృష్టి పెట్టాలి

స్పందన అనంతరం సంయుక్త కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళు మొదలయ్యాయని, ప్రత్యేకాధికారులు రైతు భరోసా కేంద్రాలను సందర్శించి అన్ని చోట్ల ప్రారంభించింది లేనిదీ తనిఖీలు చేయాలన్నారు. గన్నీ సంచులు ఉన్నదీ లేనిదీ , కొనుగోళ్ళ లో ఏమైనా సాంకేతికపరమైన సమస్యలు ఉంటె వెంటనే తన దృష్టికి గానీ లేదా డి.ఎస్.ఓ దృష్టి కి గానీ తేవాలని సూచించారు. వర్షాల వలన కొంత ఆలస్యంగా మొదలయ్యిందని, కొనుగోళ్ళు వేగంగా , సక్రమంగా జరిగేలా చూడాలని తెలిపారు.

నగరంలో పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ విజయలక్ష్మి శంకుస్థాపన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలో వివిధ డివిజన్లో రూ.80 లక్షలతో ఏర్పాటు చేయనున్న అభివృద్ధి పనులకు నగర మేయర్ విజయలక్ష్మి శంకుస్థాపనలు చేశారు. 13, 33, 42, 43, 45, 46 డివిజన్లో వివిధ ప్రాంతాలలో కాలువలు, రహదారుల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేయగా, మరికొన్ని ప్రాంతాల్లో నిర్మాణాలు పూర్తయిన రహదారులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జోన లించార్జ్ మారం బాల బ్రహ్మారెడ్డి, 33వ డివిజన్ కార్పొరేటర్ జివి రంగారావు మాట్లాడుతూ నగరాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామికి అభినందనీ యులన్నారు. గతంలో నగరాభివృద్ధిని విస్మరించిన నాయకుల వల్ల ఎంతో నష్టం జరిగిందని, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి ఆదర్శవంతంగా నిలుస్తుందని అన్నారు. శివారు ప్రాంతాల్లో సైతం అభివృద్ధి పనులు చేపడుతూ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారని గుర్తు చేసారు. సామాన్య వ్యక్తికి అధికారం అందిస్తే అభివృద్ధి ఏ విధంగా జరిపిస్తారో అన్నది ప్రస్తుతం తేటతెల్లమవుతుందని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముచ్చు లయా యాదవ్, వైసీపీ పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి ముద్దాడ మధు, గదుల సత్యలత,ఆయా డివిజన్ల కార్పొరేటర్లు ఇసరపు రేవతి దేవి, పిన్నింటి కళావతి, దాసరి సత్యవతి, తాళ్లపూడి సంతోష్ కుమారి, బొద్దూరు గోవిందమ్మ పాల్గొన్నారు.

యువగళం - నవశకం బహిరంగ సభకు జాతరలా తరలి రావాలి

జనసేన నేత గురాన అయ్యలు

విశాలాంధ్ర-విజయ నగరం టౌన్ : జగన్‌రెడ్డి విధ్వంస పాలనకి చరమగీతం పాడేందుకు విజయనగరం జిల్లా నుంచే సమిష్టిగా సమరశంఖం పూరించాలని జనసేననేత గురానఅయ్యలు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగావిచ్చేస్తున్న యువగళం-నవశకం బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా జనసేన నేతలు, జన సైనికులు, వీర మహిళలుతరలి వచ్చి విజయ వంతం చేయాలని కోరారు. జిల్లా ప్రజానీకాన్ని ఈ బహిరంగ సభకు సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయోత్సవ సభడిసెంబరు 20వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జిల్లాలోని భోగాపురం మండలం పోలిపల్లిలోప్రారంభవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు , జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, జనసేన, తెలుగుదేశం పార్టీల ముఖ్య నేతలు, కార్యకర్తలు హాజరవుతారని తెలిపారు.

20న యువగళం ముగింపు సభ

టీడీపీ, జనసేన శ్రేణులు తరలిరావాలి

రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గొంపక్రిష్ణ

విశాలాంధ్ర-ఎస్‌కోట/ వేపాడ: ఈనెల 20వ తేదీన మధ్యాహ్నం 2గంటల నుండి జిల్లాలోని నెల్లిమర్ల నియోజకవర్గం భోగాపురం మండలం పోలేపల్లి గ్రామంలోని భూమాత లే అవుట్ లో జరగనున్న యువగళం పాదయాత్ర ముగింపు సభకు టీడీపీ జనసేన శ్రేణులు అభిమానులు అధికసంఖ్యలో తరలిరావాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంపక్రిష్ణ పిలుపునిచ్చారు. ఈ భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిధులుగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ విచ్చేస్తున్న సుభసందర్భంగా టీడీపీ జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు అధికసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని గొంప క్రిష్ణ కోరారు.

యువగళం పాద యాత్ర ను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-తెర్లాం: టీడీపీ యువ నాయకులు, ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యూవగళం పాదయాత్ర విజయవంతంగా, కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఇప్పుడు ముగింపు దశకు చేరుకుందని మండల పార్టీ అధ్యక్షులు నర్సుపల్లి వెంకట్ నాయుడు అన్నారు. బొబ్బిలి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబీ నాయన ఆదేశాల మేరకు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 20న అనగా బుధవారం భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలో ముగింపు సభ జరుగుతుందని ఈ సభకు టీడీపీ నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు సర్పంచులు, ఎంపీటీసీ లు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని ఆయన కోరారు కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగాల కార్యదర్శి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యనిర్వాహ కార్యదర్శి యుగంధర్, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహ కార్యదర్శి సురేష్ మాజీ ఎంపీపీ సింహాచలం, ఎంపిటిసి ఆనంద్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర -తెర్లాం: బాడంగి మండల కేంద్రం లో గల రైతుభరోసా కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా బొబ్బిలి శాసనసభ్యులు శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ముఖ్యఅతిథిగా హాజరై ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారం భించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు జరగకుండా వేగవంతంగా ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,వైసీపీ నాయకులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు రమ్య

విశాలాంధ్ర -భోగాపురం: మండలంలో రామచంద్రపేట ఉన్నత పాఠశాల విద్యార్థిని బాకి రమ్య జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయమ ఉపాధ్యాయుడు కె. రమణ తెలిపారు. రామచంద్రపేట ఉన్నత పాఠశాలలో బాకి. రమ్య 9 వ తరగతి చదువుతుంది. నవంబర్ 8 నుంచి 11 వరకు అరకులో జరిగిన 14 సంవత్సరాలు విభాగంలో రాష్ట్ర స్థాయివాలీబాల్ ఇమే పోటీలలో ప్రతిభ కనపరచింది. దీంతో డిసెంబర్ 22 నుంచి 26 వరకు భువనేశ్వర్ లో జరగబోయే జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైంది. ఈ విద్యార్థిని ని పాఠశాల హెచ్ఎం వై.విజయలక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

కొళాయిలపై స్పందించిన ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు

విశాలాంధ్ర వార్తకు స్పందన -వీలుపర్తిలో అనధికార కొళాయిల గుర్తింపు

అనధికార కొళాయిల దమ్మీకి నిర్ణయం

విశాలాంధ్ర-వేపాడ: మండలం లోని వీలుపర్తి ఎస్సీ కాలనీలో దాహం కేకలు అనే శీర్షికన ఈనెల 15న ప్రచురితమైన వార్తాకథనానికి గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు ఎట్టకేలకు స్పందించారు. సంబంధిత అధికారుల ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శి తాడి ధనలక్ష్మి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఎర్రునాయుడు, కాంట్రాక్టర్ తదితరులు ఎస్సీ కాలనీలో తాగునీటి సరఫరా పరిస్థితిని పరిశీలించారు. అలాగే కలాల్లోను, ఇతర చోట్ల వాడుతున్న అనధికార కొలాయిలను పరిశీలించి గుర్తించారు.ఎస్సీ కాలనీలో తాగునీటి సరఫరా సక్రమంగా జరగాలంటే అనధికార కోలాయిలను తొలగించేందుకు తీర్మానించారు.ఈ మేరకు ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులకు నివేదిక సమర్పించి వాటిని తొలగించనున్నట్లు తెలిపారు. ఎట్టకేలకు తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు అధికారులు ముందుకు రావడం పట్ల సర్వత్రాహర్షం వ్యక్తమవుతోంది.

స్పందన ఫిర్యాదుదారులకు తక్షణ న్యాయం చేయాలి

జిల్లా అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు స్పందన కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఎం. దీపిక ఆదేశాలతో అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్ సోమవారం నిర్వహించారు. ప్రజల నుండి జిల్లా ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో ఫోనులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని, ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ 34 ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి, 7 దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను జిల్లా పోలీసు కార్యాలయానికి పంపాలని అధికారులను అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దిశ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, డిసిఆర్బీ ఎస్ఐలు వాసుదేవ్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సిటూ డిమాండ్

విశాలాంధ్ర -లక్కవరపుకోట: పారిశుధ్య, స్వచ్ఛ భారత్ క్లీన్ వర్కర్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు గాడి అప్పారావు ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గలపాలు గ్రామాల పారిశుధ్య కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గాడి అప్పారావు మాట్లాడుతూ 2015 ఈ ఏడాది జూలై 23న హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని, బకాయి ఉన్న జీతభత్యాలను అమలు చేసి కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పనికి తగ్గ వేతనం 26000 ఇవ్వాలని తదితర 12 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎండిఓ కే రూపేష్ అందజేశారు. కార్యక్రమంలో మండల సిఐటియు అధ్యక్షులు టి.వెంకట రమణ, జి.కామేష్, కిర్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కదిలిన 'రియల్' ఆక్రమణ బాగోతం

జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన అట్టాడ సర్పంచ్

రియల్ భూమిలో ఆక్రమణలను గురిస్తున్న రెవెన్యూ

విశాలాంధ్ర-జామి: ప్రభుత్వభూములంటే ప్రతీ ఒక్కరికీ అలుసైపోయింది. ధనబలం, అధికార బలం ఉంటే చాలు ఏదైనా చేయవచ్చని పలువురు భావిస్తున్నారు. అంటువంటి వారిలో రియల్ వ్యాపారులు ముందుంటారు. కానీ చేసిన తప్పు కొద్ది రోజులు ఆలస్యమైన బైటపడకతప్పదు కదా.. ఇదే రీతిలో మండలంలోని అట్టాడ పంచాయతీ పరిదిలో ఓ రియల్ ఎస్టేట్ సంస్థ చేసిన భూఆక్రమణపై ప్రస్తుతం రెవెన్యూ అధికారులు పరిశీలన చేస్తున్నారు. ఈపరిశీలనలో అసలు వాస్తవాలు బైటకు వస్తున్నాయి..

అట్టాడ పంచాయతీ పరిదిలో గ్రామానికి ఆనుకుని ఉన్న వ్యవసాయ భూములను భీమునిపట్నం పేరుతో ఉన్న ఓ రియల్ ఎస్టేట్ సంస్థ సొసైటీ పేరుతో దాదాపు 30 ఎకరాలకు పైఆ భూములను కొనుగోలు చేసింది. అదే సమయంలో స్థానికంగా ఉన్న పంచాయతీ పాలకులు, స్థానిక పెద్దలతో పెద్దస్థాయిలో చర్చలు జరిపి వారు కొనుగోలు చేసిన భూమితోపాటు మరో 5ఎకరాల వరకు ప్రభుత్వ భూమిని లేఅవుట్‌లో కలిపి వేసినట్లుగా స్థానికులు చెబుతున్నారు. ఈసమయంలో గ్రామ పంచాయతీ పెద్దలతో కలిసి సొసైటీ ప్రతినిధులు ఒక అగ్రిమెంట్‌కూడా చేసుకోవడం విశేషం. అయితే ప్రస్తుతం ఉన్న సర్పంచ్ పోతల అమ్మన్నదొర ప్రభుత్వ భూమిని వదిలిపెట్టమని, గ్రామ ప్రజలకు ఉపయోగకరమైన పనులు చేపడతామని చెబుతున్నా రియల్‌దారులు పట్టించుకోవడంలేదు. దీంతో విసిగి వేసారిన సర్పంచ్ జిల్లా గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసారు. దీనిపై స్పందించిన కలెక్టర్ మండల రెవెన్యూ అధికారులకు సమస్య పరిష్కారం నిమిత్తం పంపించారు. ఈనేపధ్యంలో మండల సర్వేయర్ ఖాదర్, ఆర్ఐ శ్రీదేవి, స్థానిక విఆర్‌వోలు, సర్వేయర్‌ల సహకారంతో సోమవారం అట్టాడలోని లేఅవుట్‌లో క్షేత్ర స్థాయిలో సర్వే నెంబర్ల వారీగా పరిశీలన చేసారు. ఒక వైపున దాదాపు ఎ.1.50సెంట్లు స్థలాన్ని ప్రభుత్వ భూమిగా గుర్తించడం జరిగిందని, మిగిలిన సర్వే నెంబర్లను పరిశీలన చేసి నివేదికను రెండు రోజులలో తహశీల్దార్‌కు అందజేస్తామని వారు తెలిపారు.

ఎట్టకేలకు కదిలిన డొంక..

రియల్ వ్యాపారుల ఆక్రమణపై ఎట్టకేలకు స్పందన రావడంతో స్థానికులు సర్పంచ్‌ను అభినందించారు. ఏళ్ళ తరబడి ఉన్న సమస్యపై పోరాడుతున్న సర్పంచ్‌కు తామంతా అండా ఉంటామని గ్రామంలోని యువత, పలువురు పెద్దలు ముందుకు వస్తున్నారు.

CHANGE OF NAME

I **BOTSA VIJAYA KUMARI** W/o **BOTSA JAGAN MOHANA NAIDU** Aged 41 years, Present At D.no. 5-6, Road Street, Chintada Village, Bobbili Mandal, Vizianagaram District. **BOTSA VIJAYA KUMARI** (New Name) **MADAKA VIJAYA KUMARI** (Old Name) Hence After All My Documents And Correspondence Will Be Continue With My New Name **BOTSA VIJAYA KUMARI**. I Am Issuing This Declaration Way Of Affidavite Notary Stating Both The Names Mentioned As **BOTSA VIJAYA KUMARI** And **MADAKA VIJAYA KUMARI** Are Belongs To Same Persons To Me.

జాతీయస్థాయిలో అర్హత పొందిన క్రీడాకారుడు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : మండలంలో గల పెదమరికి విద్యార్థి ఈ ప్రతిభ సాధించాడు జోగింపేటలో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ కరాటే పోటీలలో పార్వతీ పురం మండలం పెదమరికి గ్రామం ఎంపియుపి స్కూల్ విద్యార్థి హిమరకనాని మొదటి స్థానంలో నిలిచి ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి కరాటే పోటీలకు అర్హత సాధించినట్లు స్కూల్ గేమ్స్ సెక్రటరీ డిటి గాంధీ తెలిపారు విజయం సాధించిన నానికి కరాటే ప్రెసిడెంట్ సిహెచ్ శ్రీనివాసరావు సెక్రెటరీ బిగోపాల్ కోచ్ ఎస్ నగేష్ అభినందించారు.

పెట్రోల్ బంకులో ఉద్యోగాలకు 21న రాతపరీక్ష

విశాలాంధ్ర-సీతంపేట: ఐటిడిఎ ఆధ్వర్యంలో పాలకొండలో నూతనంగా ప్రారంభించనున్న హెచ్.పి పెట్రోల్ బంకులో సూపర్ వైజర్, పంపు బాయ్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకొన్న గిరిజన అభ్యర్థులకు ఈనెల 21వ తేదీన ఉదయం 10:30 గంటలకి సీతంపేట, ఐటిడిఎలో రాతపరీక్ష నిర్వహిస్తున్నట్లు ఐటిడిఎ పీవో కల్పనకుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీతంపేట, పాలకొండ, భామిని, వీరఘట్టం, బూర్జ, హిరమండలం, కొత్తూరు, ఎల్.ఎన్. పేట, మందస, మెలియపుట్టి, పాతపట్నం, సారవకోట మండలాల నుండి దరఖాస్తు చేసుకొన్న గిరిజన అభ్యర్థులు రాతపరీక్షకు హాజరుకావాలని కోరారు. దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థుల్లో 21 సంవత్సరాలు నిండనివారు, 35 సంవత్సరాలు పైబడినవారు, ఇంటర్మీడియట్ పాస్ కానీ వారు ఈ రాతపరీక్షకు అనర్హులని తెలిపారు. రాతపరీక్ష 21వ తేదీన ఉదయం 10:30 గంటలకి ప్రారంభం అవుతుందని తెలిపారు.

ఎంఈఓ-1 అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా సామల సింహాచలం

విశాలాంధ్ర,పార్వతీపురం: ఆంధ్రప్రదేశ్ మండలవిద్యాశాఖ అధికారులు -1 అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికైంది. రాష్ట్ర అధ్యక్షులుగా సామల సింహాచలం (బలిజిపేట-పార్వతీపురంమన్యంజిల్లా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా భూక్యరవి నాయక్(గుత్తి-అనంతపురంజిల్లా) రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా పుల్లయ్య (ఎంఈవో కడప) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా సీహెచ్ రవీంద్రబాబు (ఎంఈవో విశాఖపట్నం) లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.రాష్ట్ర కోశాధికారిగా ఓబులేసు (ఎంఈవో1,కడప) ఉపాధ్యక్షులుగా రవిశంకర్ (కడప) బి.నరసింగరావు(విజయనగరం) ధనుంజయ్ మజ్జి (శ్రీకాకుళం) రామచంద్రరావు (అల్లూరి సీతారామరాజు) జె.నారాయణస్వామి (పార్వతీపురం) రామకృష్ణుడు (అన్నమయ్య) తిరుమల ప్రసాద్ (విజయనగరం) రాష్ట్ర కార్యదర్శులుగా ఎన్ రమేష్(వెస్ట్ గోదావరి) నరేష్ (అనకాపల్లి) ఎస్ వి రమణ(ఈస్ట్ గోదావరి) రాంబాలనాయక్ (కృష్ణ) శివరాణి,పద్మావతి (విశాఖపట్నం) లను ఎన్నుకోవడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు సామల సింహాచలం తెలిపారు. ఎంఈవో1ల సంక్షేమం, వృత్తి పరమైన సమస్యల పరిష్కారానికి, ఎంఈవో1 లకు సెల్ఫ్ డ్రాయింగ్ పవర్స్ సాధించేందుకు కృషి చేస్తామని చెప్పారు.

ప్రేమించిన యువతి కాదన్నందుకు యువకుడు ఆత్మహత్య యత్నం

విశాలాంధ్ర-కురుపాం: ప్రేమించిన అమ్మాయి తనను మోసం చేసిందని, వేరే వాడితో పెళ్లికి సిద్ధం అయ్యిందని బాధతో ఓ యువకుడు ఆత్మహత్యాయత్నం పాల్పడిన సంఘటన సోమవారం మండలంలోని చేటుచేసుకుంది. "పోలీసులు అందించిన వివరాలు ప్రకారం.. కురుపాం మండలం ధర్మలక్ష్మీపురం గ్రామానికి చెందిన కూరంగి నరేష్(30) ఇదే మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఓ అమ్మాయిని ప్రేమించాడు. అయితే ఇప్పుడు ఆ అమ్మాయి వేరే వ్యక్తిని పెళ్లి చేసుకోవడానికి సిద్ధపడడంతో మోసం చేసిందని బాధలో బ్లేడుతో చేతిని కోసుకున్నాడు. వెంటనే స్థానికులు గమనించి 108కు సమాచారం అందించి, కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. యువకుడి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

ఆరోగ్యశ్రీలో రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ అవగాహన, నూతన ఫీచర్స్ తో విడుదల చేసిన అరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం రాష్ట్ర ముఖ్య మంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి నుండి ప్రారంభించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్, శాసన సభ్యులు అలజంగి జోగారావు, పార్వతీపురం మునిసిపల్ అధ్యక్షులు బోను గౌరీశ్వరి హాజరయ్యారు. ప్రభుత్వం వైయస్ఆర్ ఆరోగ్య శ్రీ పథకం క్రింద పరిమితిని రూ.25 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. వైయస్ఆర్ ఆరోగ్య శ్రీ కార్యక్రమంలో 3257 చికిత్సలను 2309 ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో పొందవచ్చని ఆయన చెప్పారు. హైదరాబాదు, చెన్నై, బెంగుళూరు వంటి ఇతర రాష్ట్రాల్లోని 136 కార్పొరేట్ ఆసుపత్రులలో సైతం వైద్యం పొందవచ్చని ఆయన చెప్పారు. ప్రతీ కుటుంబానికి ఆరోగ్యశ్రీ పథకం గూర్చి తెలియాలని ఆయన చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష జనవరి 1వ తేదీ నుండి రెండవ దశ ప్రారంభం అవుతుందని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతీ మంగళవారం, శుక్రవారం వైద్య శిబిరాలు జరుగుతాయని, పట్టణ ప్రాంతాల్లో బుధవారం జరుగుతాయని చెప్పారు. వీటిపై సరైన పర్యవేక్షణ చేయాలని అన్నారు.ఈసందర్భంగా కొత్త ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి. జగన్నాథ రావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా.బి. వాగ్దేవి, ఆరోగ్య శ్రీ జిల్లా సమన్వయ అధికారి దా కొయ్యాన అప్పారావు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

రెండోరోజు సమగ్రశిక్ష ఉద్యోగులు పెన్‌డౌన్

విశాలాంధ్ర -కురుపాం: సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు రెండో రోజు పెన్నడౌన్ కార్యక్రమం కొనసాగించారు. విద్యా శాఖలో విధులు నిర్వహిస్తున్న సమగ్రశిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్దీకరణ చేయాలని ప్రతినెలా ఒకటో తారీకున జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వాన్ని వేడుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సమగ్రశిక్ష లో పనిచేస్తున్న 25 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన జీవోను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కురుపాం మండలం విద్యాశాఖ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న 15 మంది ఉద్యోగులు పెన్డౌన్ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే హామీలు నెరవేర్చే వరకు కాంట్రాక్ట్ ఉద్యోగులు విధులు బహిష్కరించి ప్రభుత్వపై ఆందోళనలు చేపడతామని దుయ్యబట్టారు. కార్యక్రమం లో ఎం.ఐ.ఎస్ కో ఆర్డినేటర్,ఎల్డిఏ ,సిఆర్పీలు ,ఐఇఆర్టి , మెసెంజర్, కేర్గివర్ , పిటిఐ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు పై అధ్యాపకుల అవగాహన

విశాలాంధ్ర-బెలగాం : ఎస్.వి.ఈ.ఈ.పి నోటల్ ఆఫీసర్ డి.మంజుల వీణ, పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జంజేటి రామారావుల ఆదేశాల మేరకు పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు పలు వర్గాల ప్రజలకు, గిరిజన వలస రైల్వే కూలీలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రవికుమార్, సత్యనారాయణ, కైలాష్, సోమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగుల న్యాయబద్ధమైన సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-సీతంపేట: ఐటిడిఏ ముఖ ద్వారం వద్ద కొన్ని రోజులుగా అంగన్వాడీ ఉద్యోగులు తమ న్యాయబద్ధమైన సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న నిరసనకు మద్దతుగా మరియు న్యాయపోరాటానికి అండగాపాలకొండ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు, సీనియర్ నాయకురాలు బిడ్డిక ధమయంతినాయుడు మరియు మాజీ ఎంపీపీ సవర మాలయ్య పాల్గొని మద్దతు తెలియచేసారు. అంగన్వాడీ ఉద్యోగులు యొక్క ఏవైతే డిమాండ్ల ఉన్నాయో అవి వెంటనే పరిష్కరించాలని,పరిష్కరించని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల పాలకొండ నియోజకవర్గం టీడీపీ - జనసేన తరుపున నియోజకవర్గం లో అన్ని గ్రామాల్లో ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు హిమరక. ప్రసాద్ మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

తేనెటీగల దాడిలో వ్యక్తికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-కురుపాం : మండలం లోని కిచ్చాడ పంచాయతీ పట్టయదొర వలస కు చెందిన ఎజ్జు కామేశ్వర రావు(58)పొలంలో పనిచేస్తున్న సమయంలో తేనెటీగలు ఆకస్మిక దాడి చేయటం తో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రం నకు తరలించారు. వైద్యం అనంతరం ప్రస్తుతం ఆరోగ్యం బాగానే ఉందని వైద్యులు తెలిపారు.

టిడ్కో ఇళ్లను పరిశీలించిన బీజేపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : పార్వతీపురం మన్యం జిల్లాలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురధరేశ్వరి సోమవారం సందర్శించారు. అడ్డాపుశీలలో టిడ్కో ఇళ్ళను సందర్శన చేశారు. పార్వతీపురం మండలంలో గల అడ్డాపుశిల గ్రామంలో టిడ్కో ఇళ్లను సందర్శించి ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సుమారు 800 యూనిట్లు టిడ్కో ఇల్లు నిర్మాణం జరిగిందని కానీ చూసినట్లయితే 2018లో ప్రారంభమైన ఇళ్ళు 2020 నాటికి లబ్ధిదారులకు అందజేయల్సి ఉందని 2023 సంవత్సరానికి కూడా నేటికి సైతం ఒక్క యూనిట్ కూడా లబ్ధిదారులకు ఇవ్వలేదు అన్నారు ఎప్పటికీ పని పూర్తి అవుతుందని అధికారులుని అడిగితే రెండు నెలల్లో అయిపోతుంది అని అధికారులు చెప్పే సమాధానం కానీ అక్కడ ప్లంబింగ్ ఎలక్ట్రిసిటీ పనులు ఇంకా జరగలేదన్నారు. కనీసం ఎటువంటి వసతులు ఇక్కడ లేవు కిడ్కో ఇళ్లకి వెళ్ళవలసిన రోడ్డు ఏదైతే ఉందో చాలా దారుణంగా గుంతలతో గుమ్ములతో ఉంది చదువుకునే పిల్లలు మహిళలు వృద్ధులు ఈ రోడ్డు మీదే వెళ్ళవలసి ఉంది. ఇలాంటి రోడ్డుపై వెళ్లడం నిజంగా చాలా బాధాకరం అని అన్నారు. దీనిపై బిజెపి పార్టీ తరపున తాము ఆందోళన చేస్తుంటే ప్రధాన ప్రతిపక్షం పార్టీ ఏ విషయం పైన నోరు విప్పడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు రాష్ట్ర, జిల్లా బీజేపీ నేతలు పాల్గొన్నారు.

ఏఓబీ వద్ద నాటు సారా పై దాడులు : నలుగురు అరెస్టు

విశాలాంధ్ర పార్వతీపురం టౌన్:- జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విక్రాంత్ పాటిల్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్పీ దిలీప్ కిరణ్ ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది, డీటీఫ్ సిబ్బంది కలిసి ఆంధ్రా ఒడిషా రాష్ట్ర సరిహద్దుల్లో కొమరాడ మండలం గుణద గ్రామ సమీపంలో అటవీ ప్రాంతంలో గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా నాటు సారా తయారీ చేస్తున్నారన్న సమాచారం మేరకు ఆకస్మికంగా దాడులు చేసి 7000 లీటర్ల నాటు సారా తయారు చేసే బెల్లపు ఊట,40 లీటర్ల నాటు సారా, వంట పాత్రలు ధ్వంసం చేసి కొమరాడ మండలం గుణద గ్రామానికి చెందిన కద్రక వసంత, కద్రక సీతన్న, బుష్యసింగి తిరుపతి మరియు కోలక వెంకటేశు అను నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సదరు నలుగురు వ్యక్తులను రిమాండ్కు తరలిస్తున్నట్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ ఉపేంద్ర తెలిపారు. ఈ దాడుల్లో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఎస్ఐలు వివి రమణ, సతీష్, రాజశేఖర్

యువగళం నవశకం ను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-చీపురుపల్లి : లోకేష్ పాద యాత్రతో కార్యకర్తలులో నూతన ఉత్సాహం వచ్చిందిని మాజీ డిప్యూటీ స్పీకర్ బురగడ్డ వేద వ్యాస్ అన్నారు. సోమవారం చీపురుపల్లి టిడిపి కార్యాలయం లో నియోజకవర్గ ముఖ్య నాయకులుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేద వ్యాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో అక్రమ పాలన జరుగుతుంది అని అన్నారు. వైసిపి పాలన పోతేనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుంది. చంద్రబాబు పాలన కోసం అన్ని వర్గాలు ప్రజలు ఎదురు చూస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి కిమిడి మృణాళిని,బురగడ్డ కృష్ణ తేజ్, పైల బలరాం, వెన్నె సన్యాసి నాయుడు,దన్నాన రామచంద్రుడు, తాడ్డే సన్యాసి నాయుడు,సారేపాక సురేష్,మహంతి అప్పలనాయుడు, శనపతి శ్రీనివాసరావు, గవిడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు

ఆసక్తి కనబరుస్తున్న కొనుగోలుదారులు

విశాలాంధ్ర-వేపాడ: ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ప్రజలకు పరిచయం చేసేందుకు వీలుగా ప్రతి సోమవారం వేపాడ మండల సమైక్య వద్ద అందుబాటులో కూరగాయలు స్టాల్స్‌ఏర్పాటు చేస్తున్నారు. సేంద్రీయ వ్యవసాయం ద్వారా పండిస్తున్న బీరకాయలు, బెండకాయలు, ఆనపకాయలు, మునక్కాయలు, టమోటాలు, గోంగూర, గోరుచిక్కుడు, అరటికాయలు, తదితర కూరగాయలతో పాటు కొర్రలు, రాగులు, ఊద బియ్యం, సామా బియ్యం , రాగి పిండి, తదితర ఉత్పత్తులను మార్కెటింగ్ చేస్తున్నారు. ఎటువంటి ఎరువులు లేకుండా పండిస్తున్న ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు వినియోగదారులు ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ సన్యాసమ్మ మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ప్రతి సోమవారం వేపాడ లో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను అమ్మకానికి పెడుతున్నందున ప్రజలు గ్రహించి వీటిని ఆహారంగా తీసుకోవడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ సి ఆర్ పి గోకాడ వెంకటరావు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీసుబ్రహ్మణ్య స్వామి వారి కల్యాణోత్సవం..

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్. శ్రీదార గంగమ్మతల్లి ఆలయంలో ఎంతో వైభవంగా శ్రీసుబ్రహ్మణ్య స్వామి వారి కళ్యాణం సోమవారం నిర్వహించారు. 200మంది భక్తులు కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. కల్యాణకర్తలు మళ్ళానవీన్, సంధ్య, ఉప్పల నరసింగరావు వెంకటరత్నం, సురేంద్రకుమార్, హేమలత దంపతులు కల్యాణ వశిష్టులు విన్నకోట భాస్కరశర్మ, మనోజ్, అవినాష్, చైర్మన్ పాలమరశెట్టి రామకృష్ణ, ధర్మకర్త సత్యసాయి, ధర్మకర్తలు, ఆలయ ఇఓ నాగేంద్ర పాల్గొన్నారు. అర్చకులు అగ్నిహోత్రం రాజగోపాలాచార్యులు, గార్లపాటి నారాయణమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ యువజన.దినోత్సవం సందర్భంగా

విద్యార్థులకు ప్రతిభ ఫోటీలు

విశాలాంధ్ర-చీపురుపల్లి : వచ్చే ఏదాది 12 జనవరి స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం యువత కు వివేకానంద వారి స్ఫూర్తి ని నిపుతు ఈ సంవత్సరం కూడా విద్యార్థులు పాల్గొన్ని విజయవంతం చేయాలని ఆశయ యూత్ అసోషియేషన్ అధ్యక్షుడు రెడ్డి రమణ తెలిపారు. అశయ యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో విద్యార్థులుకు. ప్రతిభ పోటీ లు నిర్వహించబడును. లితేది. 24.12.2023లి లిఆదివారం ఉదయం 9.00 చీపురుపల్లి కస్పావీధీ సత్యరామా డిగ్రీ కాలేజ్ ఆవరణలో జరుగుతుంది. జూనియర్ 8 9 10, సీనియం ఇంటర్ మరియు డిగ్రీ యువతకు స్వామి వివేకానంద సందేశంలి యువతకు స్వామి వివేకానంద సందేశం అనే బుక్ లో వుంటుంది. డ్రాయింగ్ అంశం. స్వామి వివేకానంద కలలుకన్న భారతదేశంలి అనే వాటిపై డ్రాయింగ్ వేయవలెను ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తారని కోరుతున్నం చిత్రలేఖనంలో పెయింటింగ్ మీరే తేచ్చుకోవలెను. చార్టులు సంస్థ ద్వారా ఇవ్వబడును. మరిన్ని వివరాలకు 440937200 ఈ నెంబర్ 9లో సంప్రందించండి.

తెరుచుకున్న అంగన్‌వాడీ కేంద్రాలు

ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో పిల్లలకు భోజనం

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లావ్యాప్తంగా అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు సోమవారం నుంచి తెరచి వాటి నిర్వహణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి జారీచేసిన ఆదేశాల మేరకు అన్ని మండలాల్లో సచివా లయ సిబ్బంది అధ్వర్యంలో సోమవారం అంగన్‌వాడీ కేంద్రాల తలుపులు తెరచుకున్నాయి. జిల్లాలో మొత్తం 2499 కేంద్రాలు వుండగా అన్ని కేంద్రాలు సోమవారం తెరిచారు. వీటిలో 1,051 కేంద్రాలకు పిల్లలు హాజరు కావడంతో వారికి ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తయారుచేసే మహిళా సిబ్బందితో వంటచేసి పౌష్టికాహారం అందించారు. వారికి అన్నం, టొమాటో పప్పు, కొన్ని చోట్ల కూరలు వండి వేడివేడి ఆహారం అందజేయడం జరిగిందని మహిళాశిశు సంక్షేమశాఖ ప్రాజెక్టు డైరక్టర్ శాంతకుమారి చెప్పారు. మంగళవారం నుంచి దాదాపు అన్ని కేంద్రాల్లోనూ పిల్లలకు ఆహారం అందించడం జరుగుతుందన్నారు.

అంగరంగ వైభవంగా సుబ్రహ్మణ్య షష్టి

భక్తులతో కిక్కిరిసిన దేవాలయాలు

విశాలాంధ్ర-పూసపాటిరేగ : మండలంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో సోమవారం ఉదయం నాలుగు గంటల నుంచి భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. సోమవారం సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా మండలంలో గల చోడమాగ్రహారం, అల్లాటి పాలెం, కుమిలి, గోవిందపురం, కోనాడ గ్రామాలలో గల దేవాలయాలకు ప్రజలు పోటెత్తారు. భక్తులకు అనుకూలంగా ఆయా గుడిలలో సుబ్రమణ్యేశ్వర స్వామికి విశిష్ట పూజలు అభిషేకాలు నిర్వహించారు.

పెన్సనర్స్ డే సందర్భంగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-కురుపాం: ఆల్ ఇండియా పెన్సనర్స డే" సందర్భంగా "రాష్ట్ర ప్రభుత్వ పెన్సదుర్స అసోసియేషన్ కురుపాం తాలూకా "ఆధ్వర్యంలో జరిగిన "పుష్పగిరి కంటి ఆసుపత్రి విజయనగరం" మరియు " వరుణ్ డెంటల్ కేర్ "బొబ్బిలి వారు ఉచిత మెగా శిబిరాలు నిర్వహించడం జరిగింది. మరియు 75 వసంతాలు పూర్తి చేసుకున్న 10 మంది పెన్సనర్స కు సత్కరించడం జరిగింది. యూనియన్ ప్రతినిధులు టి.పాండురంగారావు, టి.వి.ఎస్. ఎస్.సోమయాజులు జామి రామకృష్ణారావు.కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని పారిశుధ్య కార్మికుల ధర్నా

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఏపీ గ్రామపంచాయితీ ఎంప్లాయిస్ & వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు పారిశుధ్య కార్మికులు తమ సమస్యలు పరిష్కారం చేయాలని ఎంపీడీవో కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేపట్టారు. అనంతరం ఎంపీడీవో శేషుబాబుకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు యూనియన్ జిల్లా కార్యదర్శి మద్దిల రమణ మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు గ్రీన్‌అంబాసిడర్ల బకాయి జీతాలు చెల్లింపు వేతనాల పెంపు జీవోనెంబర్57.132.142.551లను 2015లోను, 2023జూలై23 హైకోర్టు తీర్పులను అమలు చేయాలనే డిమాండ్ల పరిష్కారం కోరుతూ గ్రామీణ ప్రాంతాలను పరిశుభ్రం చేసి పర్యావరణ ప్రజారోగ్యాన్ని పరిరక్షిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు, గ్రీన్‌అంబాసిడర్లకు, టైంస్కేల్ వర్కర్లకు పెండింగ్లో ఉన్న బకాయి జీతాలు వెంటనే చెల్లించాలని సూచించారు. కనీస వేతనాలు పెంచాలని టెండర్లు రద్దుచేయాలని గుర్తింపు కార్డులు పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాడ్యుటీ, పెన్షన్ రిటైర్మెంట్బెనిఫిట్స్ తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు ఎన్ని మారుతున్నా గ్రామపంచాయతీ కార్మికుల జీవితాల్లో మాత్రం మార్పు రావడం లేదన్నారు. తరబడి కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతూనే ఉన్నారన్నారు. 1999లో నాటిఉమ్మడి రాష్ట్రంలో జారీ చేసిన 551 జీవో ప్రకారం కార్మికులకు గుర్తింపు కార్డులు, కనీసవేతనం, పిఎఫ్ఈఎస్ఐ అమలు చేయాలని కోరారు. కానీ ఇవేవీ నేటికీ అమలు చేయడం లేదు 2017లో హైకోర్టుఇచ్చిన తీర్పును ఉల్లంఘిస్తూ టెండర్ల విధానం మాత్రం కార్మికులపై బలవంతంగా రుద్దుతున్నారని ఆరోపించారు. ప్రతినెలా 5వ తేదీ లోపుజీతాలుచెల్లించాలనీ 2019 ఫిబ్రవరిలో జారీ చేసిన జీవోఎంఎస్ 132 స్పష్టంగా పేర్కొంటుందన్నారు. కానీ ఇది ఎక్కడ అమలు కావడంలేదు కార్మికులకు 3నెలలనుంచి 25లోనెలలు వరకు జీతాలు బకాయిలు ఉన్నాయి. జీతాలు అందక కార్మికులకుటుంబాలు పస్తులతో బ్రతుకుతున్నారు. తమ బాధలు చెప్పుకోవడానికి ప్రభుత్వ ఆఫీసులకు వెళ్తే వినే నాదుడే లేరు ధరల పెరుగుదలకు అనుగుణంగా జీతాలు పెంచడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో చెలికాని ముత్యాలు, సిఐటియూ జిల్లా కమిటీ సభ్యులు, పారిశుధ్య కార్మికుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు బోని రామారావు, గ్రీన్ అంబాసిడర్ల్ సంఘం మండల కార్యదర్శి బి గంగరాజు, మండలకమిటీ సభ్యులు పి నాగరాజు, జి అప్పారావు, ఎం దేవా, టీ సన్నిబాబు, డి శివ ఆర్ మహేశ్వరరావు, ఆర్ సూర్యుడు, ఏ మురళి, ఎం శంకర్ రావు, ఎం పవన్ కుమార్, ఐ గోపి, కురువడ చంద్రయ్య, సూరిబాబు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు. పై సమస్యలు ప్రభుత్వం పరిష్కరించని ఎడల ఈనెల 26, 27, 28 తేదీల్లో కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపడుతామన్నారు. అప్పటికి పరిష్కరించకపోతే సమ్మెలోకి వెళ్తామని ప్రభుత్వానికి, అధికారులకు హెచ్చరిక చేశారు.

ఉధృతంగా.. అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్ల సమ్మె

విశాలాంధ్ర-చీపురుపల్లి : నియోజకవర్గం లో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు సమ్మె కాస్త ఉధృతంగా సాగింది ఈరోజు అనగా సోమవారం ఆర్డిఓ ఆఫీస్ ముట్టడికి గరివిడి, గుర్ల , మెరకముడదాం, చీపురుపల్లి, మరియు రాజాం మండలం ఇలా నుండి పెద్ద ఎత్తున అంగన్వాడీలు వేడి..వేడిగా.. అంగన్ వేడిగా ఆర్డీవో కార్యాలయానికి వేల సంఖ్యలో చేరుకున్నారు ఈ కార్యక్రమంలో చీపురుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి జమ్ము ఆదినారాయణ హాజరు కాగా ఈ కార్యక్రమంలో జమ్ము మాట్లాడుతూ గత జగన్మోహన్ రెడ్డి సీఎం కాక మునుపు సీఎం కావాలని ఆశతో ఎన్నో అబద్ధపు వాగ్దానాలు చేసి ఉన్నారు అందులో భాగంగా అంగన్వాడీలు చేసే పనితనం గురించి పొగడ్తలు పొగుడుతూ ప్రక్కన ఉన్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం కంటే మన ఆంధ్ర రాష్ట్రంలో 1,000/- రూపాయలు ఎక్కువగా ఇస్తామని నమ్మ ఫలికారు అది లేదు కదా... సుప్రీంకోర్టు తీర్పు అమలు ప్రకారం కూడా చేయలేదు పైగా వాళ్ల వైసిపి ఎమ్మెల్యేలతో అవాకులు చవాకులు పేలించడం బూతులు మాట్లాడించటం వాళ్లకు అలవాటే పైగా అంగన్వాడి సెంటర్ పైన సచివాలయం సిబ్బందితో తాళాలు విరగగొట్టించడం వాళ్లతో గొడవలు పడటం 2024 ఎన్నికలలో కేంద్రంలో తప్పనిసరిగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడుతుందని అలాగే కేంద్రం లో మరియు రాష్ట్రంలో పట్టుమని పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయేసరికి దేశాన్ని మరియు రాష్ట్రాన్ని తలకిందులు చేసేసారని ఇవి మంచి పరిణామాలు కాదని జమ్ము హితవపలికారు. చీపురుపల్లి ఆర్డీవో బొద్దేపల్లి శాంతి గారికి సమక్షంలో కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు ఇవ్వాలని అంగన్వాడి యూనియన్ కోరిన 12 కోర్కెలు చాలా సమంజసంగా ఉన్నాయని వీటిని తప్పనిసరిగా తక్షణమే అధికారులు మరియు అధికారంలో ఉన్న సీఎం గారు మంచి నిర్ణయం తీసుకొని ఈ 12 కోర్కెలను తక్షణమే బటన్ నొక్కగలరని కోరు కుంటున్నాను అలా నొక్కని పక్షంలో రేపు రానున్న 2024 అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికలలో ఈవీఎంలు ఎలా నొక్కాలోప్రజలకు తెలుసని గమనించవలసిన అవసరం ఉందని ఎద్దేవ చేశారు. ఇచ్చిన మాట ప్రకారం న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కారం డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబల్ల గౌరీ నాయుడు, రమణ అంగన్వాడీ అధ్యక్షులు వరలక్ష్మి మాలతి చీపురుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్ పైడ్రాజు గొర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పతివాడ గోవిందు జగన్ను పెద్దఎత్తున మహిళ నాయకులు టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలే పరమావధిగా పనిచేస్తున్న స్ఫూర్తి సేవా ట్రస్టు

ప్రజలు మన్ననులు అందుకుంటున్న సేవాట్రస్టు

ఆరేళ్లల్లో అనేక సేవా కార్యక్రమాలు

పిల్లలకు ఏకరూప దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర- మెరక ముడిదాం: నేటి సమా జంలో ఆర్థిక, అభివృద్ధి, సేవా కార్యక్రమాలు చేయటానికి ముందుకు వచ్చే వ్యక్తులు అరుదు. తన సొంత గ్రామం అభివృద్ధి చెందాలని ఆలో చించిన వారు మరీ అరుదు. ప్రస్తుత రోజుల్లో తన కుటుంబం బాగుండాలి, నాలుగు కాసులు సంపాదించాలి అని ఆలోచించే వారు అధికంగా వున్నారన్నది జగమెరిగిన సత్యం. అటువంటి తరుణంలో సమాజానికి మంచి చేయాలన్న దృఢసంకల్పంతో మెరకముడిదాం మండలం కొండలావేరు పంచాయతీ మధురా గ్రామం అయిన బాదాం గ్రామానికి చెందిన ఉద్యోగులు, యువకులు నుండి చైతన్యం ఏర్పడి 2017 జూన్ 21న స్ఫూర్తి ట్రస్టును ఏర్పాటు చేశారు. నాటి నుండి నేటివరకు అనేక సేవాకార్యక్రమాలు చేస్తూ పలువురునుండి ప్రశంసలు పొందుతున్నారు. గ్రామం అభివృద్ధి, విద్యార్థులు భవిష్యత్, పేద కుటుంబాలుకు ఆర్థిక సహాయం చేయటంతో పాటు అనేక సేవా కార్యాక్రమాలు నిర్వహిస్తున్నారు. స్ఫూర్తి ట్రస్టు ఏర్పాటు చేసిన నాటినుండి నేటివరకు సుమారు ఆరు లక్షలు రూపాయిలు వెచ్చించి సేవా, అభివృద్ధి కార్యాక్రమాలు చేపట్టటం జరిగింది. అలాగే అవర్ విలేజ్ అవర్ రెస్పాన్స్ బులిటీ స్ఫూర్తితో ఇప్పటివరకు విద్యార్థులకు గ్రంధాలయం ఏర్పాటు, పంచాయతీ స్థాయిలో విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించి బహు మతులు అందజేయటం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించటం, దేవాలయాలు నిర్మాణానికి ఆర్థికసాయం అందజేయటం, రోడ్లు మలుపులు వద్ద డేంజర్ ఫోల్స్ ఏర్పాటు చేయటం, వెనుకబడిన విద్యార్థులు చదువు కొరకు ఆర్థిక సాయం, పాఠశాల ఆవరణలో మొక్కలు నాటటం, గ్రామంలో పేదకుటుంబాలుకు చెందిన కుటుంబ యజమాని మృతి చెందిన కుటుం బాలకు ఆర్థిక సాయం చేయటం, ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల్లో సమానత్వం, ఐక్యతభావన పెంపొందించుట కొరకు 11 వేలు రూపాయిలు వెచ్చించి టీ షర్టులు పంపిణీ చేయటం మొదలుగు కార్యక్రమాలు చేయటం జరిగింది. ఇలా స్ఫూర్తి సేవా ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు చేయటం వలన పలువురు మన్ననలు పొందటంతో పాటు ఆర్థిక సహకారాలు కూడా అందుతున్నాయి. ఏది ఏమైనా బాదాం స్ఫూర్తి సేవా ట్రస్టు సేవా, అభివృద్ధి కార్యక్రమాలు చేయటంలో ముందంజలో ఉందని చెప్పకనే చెప్పవచ్చు. భవిష్యత్ లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టటం జరుగుతుందని ట్రస్టు సభ్యులు విశాలాంధ్ర కు తెలిపారు.

ఆరోగ్యశ్రీ అవగాహనా కార్యక్రమం ప్రారంభం

పరిమితి రూ.25లక్షలకు పెంపు

ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులు పంపిణీ

జిల్లాలో 7.5 లక్షల కుటుంబాలకు లబ్ది : జడ్పీ ఛైర్మన్ మజ్జి

విశాలాంధ్ర-విజయనగరం: ఆరోగ్యశ్రీ మెగా అవగాహనా కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ప్రారంభించారు. తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్రవ్యాప్తంగా లైవ్ స్ట్రీమింగ్ ద్వారా సోమవారం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5లక్షల నుంచి రూ.25లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా ఆరోగ్యశ్రీ నూతన స్మార్ట్ కార్డుల పంపిణీని ప్రారంభించారు. దీనివల్ల జిల్లాలోని సుమారు 7.5లక్షల కుటుంబాలకు లబ్ది చేకూరనుంది. ఈ నాలుగున్నర ఏళ్లలో ఒక్క విజయనగరం జిల్లాలోనే ఆరోగ్యశ్రీ పథకం క్రింద సుమారు 2లక్షలా 49 వేల మందికి చికిత్సను అందించడానికి రూ.470 కోట్లను ఖర్చు చేశారు. అలాగే ఆరోగ్య ఆసరా పథకాన్ని సుమారు లక్షా, 9వేల మందికి వర్తింపజేసి, దాదాపు రూ.59.60 కోట్ల రూపాయలను ఖర్చు చేశారు. మంగళవారం నుంచీ జిల్లా వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ అవగాహనా కార్యక్రమం, లాంఛనంగా నియోజక వర్గానికి ఐదు గ్రామాల్లో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతుంది. ఈ సందర్భంగా ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ఆరోగ్యశ్రీ పథకం గురించి వివరిస్తారు. ఆరోగ్యశ్రీ, దిశ యాప్‌లను డౌన్‌లోడ్ చేయిస్తారు. అలాగే జనవరి 1 నుంచి జగనన్నఆరోగ్య సురక్ష ఫేజ్-2 ప్రారంభమవుతుందని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ కార్యక్రమం అనంతరం జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్‌పి దీపికా పాటిల్, ఎంఎల్‌సి డాక్టర్ పి.సురేష్‌బాబు, ఎంఎల్ఏ బడ్డుకొండ అప్పలనాయుడు ఆరోగ్యశ్రీ లబ్దిదారులకు నూతన కార్డులను పంపిణీ చేశారు. ఆరోగ్యశ్రీకి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.భాస్కరరావు, ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయకర్త డాక్టర్ యు.అప్పలరాజు, డిసిహెచ్ఎస్ డాక్టర్ గౌరీశంకర్, డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ కెవి సూర్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ కుటుంబం ఆరోగ్యంగా ఉండాలి

రాష్ట్రంలోని ప్రతీ కుటుంబం ఆరోగ్యంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి లక్ష్యమని జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా జిల్లాలో సుమారు 7.5లక్షల కుటుంబాలకు లబ్ది చేకూరుతోందని చెప్పారు. సామాన్య, పేద కుటుంబాల్లో ఎవరికైనా అనారోగ్యం సంభవిస్తే, ఆయా కుటుంబాలు ఆర్థికంగా చితికిపోకుండా ఆరోగ్యశ్రీ పథకం ఆదుకుంటోందని అన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితి రూ.5లక్షల నుంచి ఏకంగా రూ.25 లక్షలకు పెంచడం ముఖ్యమంత్రి మానవత్వానికి, ప్రజల ఆరోగ్య పరిరక్షణ పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇలాంటి పథకం గానీ, ఇంతటి గొప్ప ముఖ్యమంత్రి గానీ దేశంలో ఎక్కడా లేరని కొనియాడారు. గత ప్రభుత్వ హయాంలో కేవలం 1059 రకాల వ్యాధులకు మాత్రమే వైద్యం అందేదని, తమ ప్రభుత్వం ఈ వ్యాధుల సంఖ్యను 3257కు పెంచిందని చెప్పారు. అలాగే అనారోగ్యం పాలైన పేదలు, చికిత్స సమయంలో జీవనానికి ఇబ్బంది పడకుండా ఆరోగ్య ఆసరా పథకం ద్వారా ఆదుకోవడం జరుగుతోందని తెలిపారు. జనవరి 1 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. ఆరు నెలల పాటు ఈ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. ఈ శిబిరాల్లో సుమారు 562 రకాల మందులు అందుబాటులో ఉంటాయన్నారు. మొదటి దశలో రాష్ట్రంలో సుమారు 65 లక్షల మందికి వైద్య సేవలను అందించడం జరిగిందన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ సేవలు, వెల్‌నెస్ సెంటర్ల ఏర్పాటు, 104, 108 సేవల విస్తృతి, పిహెచ్‌సి, సిహెచ్‌సిల ఆధునీకరణ, ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణం, ఉద్యోగాల భర్తీ తదితర చర్యలతో ముఖ్యమంత్రి వైద్య ఆరోగ్య రంగంలో విప్లవాన్ని సృష్టించారని కొనియాడారు.

19 గ్రామాల్లో 165 మంది డి పట్టా లబ్ధిదారులకు 22 ఏ నుండి సడలింపు

విశాలాంధ్ర-బొబ్బిలి: మండలంలోని రంగరాయ పురం గ్రామం నందు 20 సంవత్సరాలు పైబడి "డి పట్టా" పొందిన భూములను 22 ఏ రిజిస్ట్రేషన్ యాక్ట్ 1908 పరిధి నుండి తొలగించి, సంబంధిత పట్టాదారులకు ఈకేవైసీ జరుగుతున్న క్రమాన్ని తహసిల్దారు డోల రాజేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ డోల మాట్లాడుతూ ప్రభుత్వము 2003 సంవత్సరానికి ముందు పొందిన ఢీ పట్టాలను దశల వారీగా 22ఏ రిజిస్ట్రేషన్ చట్టము 1908 నుండి తొలగిస్తూ ఆ భూములను సాధరు పట్టాదారులు అమ్ముకొనుటకు వెసులబాటు కల్పించిందని ఇప్పటివరకు మండలంలో 19 గ్రామాలకు చెందిన 165 మంది రైతులు యొక్క 122.60 ఎకరాల భూమిని 22ఏ రిజిస్ట్రేషన్ చట్టం 1908 నుంచి తప్పించి, సదరు భూములను అమ్ముకునే వెసులబాటు కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ ఇన్స్పెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మరియు గ్రామ రెవెన్యూ అధికారి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

విశాలాంధ్ర-జామి: మండలంలోని పలు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం నుంచి ప్రారంభించారు. కుమరాం,అట్టాడ, ఎంకె.వలస గ్రామాలలోని రైతు భరోసా కేంద్రాల వద్ద ఈకొనుగోలు ప్రక్రియను ప్రారంభించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిల సమక్షంలో వ్యవసాయాధికారి పి.కిరణ్‌కుమార్ ప్రారంభోత్సవాలను చేయించారు. ప్రభుత్వం ఆదేశాలమేరు రంగుమారిన ధాన్యంను తీసుకోవడం జరుగుతుందని, రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. ఈకార్యక్రమంలో కుమరాం సర్పంచ్ పిన్నింటి ఆదిలక్ష్మి, ఎంపిటిసి ప్రతినిధి కంది నరిసింగరావు, మండల వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు పిన్నింటి రవికుమార్, ఎంకెవలస సర్పంచ్ సంతోష్, ఎంపిటిసిప్రతినిధి పొటిపిరెడ్డి ఎర్నాయుడు, అట్టాడ సర్పంచ్ పోతల అమ్మన్న దొర తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఇత్తడి విగ్రహం విరాళం

విశాలాంధ్ర-జామి: మండల కేంద్రమైన జామిలోని చొక్కాకుల మూర్తి గురుస్వామి పీఠంకు చెందిన అయ్యప్ప దీక్షాదారులు తయారు చేయించిన ఇత్తడి విగ్రహాన్ని స్థానిక శ్రీపైడితల్లెమ్మ ఆలయానికిసోమవారం విరాళంగా అందజేసారు. అయ్యప్ప దీక్షా దారులంతా కలిసి ఈవిగ్రహానికి ముందుగా స్థానిక పురాతన శివాలయంలో పూజలు నిర్వహించి అనంతరం శ్రీపైడితల్లెమ్మ ఆలయ అర్చకులు వెలివల సాయికి అందజేసారు. ప్రతీ ఏటా అయ్యప్ప స్వామి పూజలకు విగ్రహం అందుబాటులోకి రావడంతో అయ్యప్ప భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

వైకాపా ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వము

ఎమ్మెల్యే వెంకటచిన అప్పలనాయుడు

విశాలాంధ్ర-రామభద్రపురం: వైకాపా ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వమని స్థానిక శాసనసభ్యులు సంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. సోమవారము కొట్టక్కి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రభుత్వము అందజేసిన పథకాల గురించి ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలు అందనివారు ఎవరైనా ఉంటే వాలంటీర్ల ద్వారా దరఖాస్తు చేసుకుంటే సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. అలాగే మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో భాగంగా 9.50 లక్షలు రూపాయలకు, సిమెంట్ రోడ్డు, కాలువలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు వేణుగోపాల్ నాయుడు మండల అధ్యక్షులు లక్ష్మణరావు, జడ్పిటిసి అప్పి కొండ సరస్వతి, మండల వైకాపా పార్టీ అధ్యక్షులు లక్ష్మీ నాయుడు, వైకాపా నాయకులు, ఏకనాథ్, నాగిరెడ్డి కామేశ్వరరావు, ముళ్ళు సాగర్, ముళ్ళు తిరపతి, రామభద్రపురం పిఎసిఎస్ చైర్మన్ కిర్ల శేఖర్, చంద్, వైస్ ఎంపీపీ బెల్లన ప్రసాదు, తాసిల్దార్ సులోచన రాణి, ఎంపీడీవో రమ మని హౌసింగ్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రలో పాల్గొన్న ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి చక్కా కిరణ్ కుమార్

విశాలాంధ్ర-శృంగవరపుకోట : అనకాపల్లి జిల్లా, పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి చక్కా కిరణ్ కుమార్ మర్యాద పూర్వ కంగా కలిశారు. ఆయన నారా లోకేష్ తో కలిసి యువగళం పాదయాత్రలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఆయన విశాలాంధ్ర ప్రతినిధితో మాట్లాడుతూ రాష్ట్రంలో లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావడంతో అధికారపార్టీ నేతల వెన్నులో వణుకు పుడుతోందన్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం రాష్ట్ర ప్రజలకు అవసరమని, అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని అన్నారు. యువగళం ముగింపు సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. లోకేష్ ను కలిసిన వారిలో సాయిరాం, చెల్లయ్య తదితరులు ఉన్నారు.

యువ గళం ముగింపు సభకు జనసైనికులు తరలి రావాలి

మాజీ మంత్రి పడాల అరుణ



విశాలాంధ్ర-గజపతినగరం: తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర ముగింపు సందర్భంగా యువ గళం నవ శకం పేరిట జిల్లాలో భోగాపురం మండలం పోలిపల్లి గ్రామం వద్ద బుధవారం నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు జనసైనికులు తరలి రావాలని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యురాలు మాజీ మంత్రి పడాల అరుణ సోమవారం విలేకరుల సమావేశంలో ఆమె స్వగృహం నందు తెలిపారు టిడిపి జనసేన పొత్తు ఖరారైన తరువాత జరుగుతున్న అతిపెద్ద భారీ బహిరంగ సభ కు రెండు పార్టీల అధినేతలు సంయుక్తంగా హాజరుకానుండడంతో రాజకీయ లో కొత్త ఉత్సాహం నింపుతుందన్నారు ఈ నేపథ్యంలో జనసేన నాయకులు కార్యకర్తలు నియోజకవర్గం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో హాజరుకావాలని ఈ సభను విజయవంతం చేయాలని కోరారు రాబోయే ఎన్నికలకు ఈ సభ ద్వారా సమర శంఖం పూరించనున్నట్లు పేర్కొన్నారు ప్రతి నాయకుడు ప్రత్యాత్మకంగా తీసుకొని సభను విజయవంతం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో జనసేన గజపతినగరం మండల పార్టీ అధ్యక్షులు మునకాల జగన్నాధ రావు తదితరులు పాల్గొన్నారు.

యువగళం ముగింపు సభ విజయవంతం చేయాలి : టీడీపీ

యువగళం ముగింపు సభ

పరిశీలకులు యరపతినేని

విశాలాంధ్ర -వేపాడ/లక్కవరపుకోట: చరిత్రలో సరికొత్త మైలురాయిగా నిలిచే యువగళం ముగింపు సభ భారీ స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని,ఆ సభకు శృంగవరపుకోట నియోజకవర్గ నుండి అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని యువగళం ముగింపు సభ పరిశీలకలు యరపతినేని శ్రీనివాసరావు,శృంగవరపుకోట నియోజకవర్గ పార్టీ పరిశీలకులు చౌదరి నారాయణమూర్తి (బాబ్జి),పిలుపునిచ్చారు. లక్కవరపుకోటలో శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపి ఇంఛార్జ్ మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి అధ్యక్షతన వారి నివాసం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సమావేశానికి టీడీపీ పార్టీ నియోజకవర్గ యువగళం ముగింపు సభ పరిశీలకులు యరపతినేని శ్రీనివాసరావు శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ పార్టీ పరిశీలకులు,చౌదరి నారాయణమూర్తి (బాబ్జి) ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చెంనాయుడు ఆదేశాల మేరకు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర ముగింపు భారీ సభకు శృంగవరపుకోట నియోజకవర్గం నుండి 20వేల మందికి తగ్గకుండా జనసమీకరణ చేసి, యువగళం ముగింపు సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ యువగళం ముగింపు సభకు టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, జనసేన పార్టీ అధ్యక్షులు కోణేదల పవన్ కళ్యాణ్, హిందూపురం ఎమ్మెల్యే నటసింహం నందమూరి బాలకృష్ణ, పలువురు ప్రముఖులందరూ ఒకే వేదికై ఎన్నికల శంఖారావానికి సిద్ధంగా ఉండాలని ప్రకటించే అవకాశం ఉందన్నారు.కావున విజయనగరం జిల్లా భోగాపురం మండలం, పోలిపల్లిలో భూమాత లే అవుట్ లో జరగబోయే యువగళం ముగింపు సభ చరిత్రలో సరికొత్త మైలురాయి అవుతుందని. కావున యువగళం ముగింపు సభను దిగ్విజయం చేయవలసిందిగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులను,కార్యకర్తలను కోరారు.అలాగే 2024 ఎన్నికల్లో నియోజకవర్గ టీడీపీ పార్టీ నాయకులందరూ క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేసి,వైసీపీ పార్టీ కనుమరుగు అయ్యేంతగా పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పల రాంప్రసాద్, శృంగవరపుకోట నియోజకవర్గంలోని ఐదు మండలాల తెలుగుదేశం జనసేన పార్టీ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పల్లెవెలుగు ప్రయాణికులకు బహుమతులు పంపిణీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : శృంగవరపుకోట ఆర్టీసీ డిపోలో పల్లెవెలుగు బస్సులలో ప్రయాణించే ప్రయాణికులకు సోమవారం తీసిన డ్రా ద్వారా విజేతలకు బహుమతులను డిపో మేనేజర్ కె.రమేష్ అందజేశారు. ఈ స్కీమ్ జామి-విజయనగరం, తాటిపూడి- విజయనగరం, కొట్యాడ-విజయనగరం, ఎస్.కోట-గుమ్మకోట రూట్లలో ప్రవేశపెట్టినట్లు స్థానిక డిపో మేనేజర్ కె.రమేష్ తెలిపారు. ఇందులో భాగంగా డిసెంబర్ 1వ తేది నుంచి ప్రయాణించిన వారికి ఎస్.కోట బస్ స్టేషన్ ఆవరణలో సిబ్బంది, ప్రయాణీకుల సమక్షంలో డ్రా తీసి విజేతలుగా నిలిచిన వారికి కొల్లి కోటేశ్వరరావు (కార్యదర్శి ఎంప్లాయిస్ యూనియన్, శృంగవరపుకోట) సౌజన్యంతో బహుమతులు ఏర్పాటు చేయబడినవని చెప్పారు. డ్రాలో విజేతలుగా నిలిచిన గుమ్మకోట రూట్ కె. బి.మహాలక్ష్మి 7386955168, జామి రూట్ కె. హైమ 9963441014, తాటిపూడి రూట్ ఎన్.కె.నాగేందరరావు, 8331994159, కొట్యాడ రూట్ ఎమ్. లక్ష్మి 8332877048 వారికి బహుమతులు అందజేశామన్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ డిపో నుంచి భవాని మండల దీక్ష విరమణకు, వైష్ణవ దేవాలయాల దర్శనానికి భక్తుల కోరికపై ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. అలాగే ఆర్టీసీ బస్సులలో ప్రయాణించి డిపో అభివృద్ధికి దోహద పడవలసినదిగా కోరారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ప్రదర్శన

విశాలాంధ్ర-శృంగవరపుకోట :ప్రకృతి వ్యవసాయంలో పండించిన రాగులు, కొర్రలు, చామలు, ఊదలు, గంటెలు, అరికలు, కూరగాయలు, ఆకుకూరలు వంటి ఉత్పత్తులను ఎస్.కోట తహశీల్దారు కార్యాలయం వద్ద సోమవారం ప్రదర్శించారు. రైతులు ఆచరిస్తున్న పద్ధతులు నవధాన్యాలు, పచ్చిరొట్ట పైర్లు, బీజామృతం, ఘనజీవామృతం, ద్రవ జీవామృతం, బ్రహ్మాస్త్రం, పుల్లటి మజ్జిగ, పంచగవ్య దేశి ఆవు పేడ మూత్రం, కషాయాలు ద్రావణాలు వంటి సేంద్రీయ పద్ధతులను ఉపయోగించి పండించినవి ఈ స్టాల్ నందు ఏర్పాటు చేయడం జరిగిందని తహశీల్దార్ డి.శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ కార్యక్రమములో మండల రెవెన్యూ అధికారి, డీటీ, ఆఫీసు సిబ్బంది, రైతులు, వ్యవసాయ సిబ్బంది ఎంటి బాబు, ఎంఆర్పి నాయుడు, ఐఆర్పిపి హాజరయ్యారు. ...

తెలుగుదేశం పార్టీ మాజీ కన్వీనర్ రాజు మృతి

విశాలాంధ్ర-కురుపాం: తెలుగుదేశం పార్టీ కురుపాం మండల మాజీ కన్వీనర్ మరియు మాజీ కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రం కమిటీ చైర్మన్, అరకు పార్లమెంట్ యస్.సి సెల్ అధికార ప్రతినిధి బండి రాజు సోమవారం సాయంత్రం 5 గంటలకు తుదిశ్వాస విడిచారు.....ఆయన గత కొంత కాలం గా అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నారు.

కిల్తంపాలెంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

విశాలాంధ్ర -శృంగవరపుకోట: శృంగవరపుకోట మండలం, కిల్తంపాలెం పంచా యతీ, డెప్పూరు, కరకవానిజోరు గ్రామాల్లో ఆదివారం రాత్రి ఏర్పాటు చేసిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి, ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షుడు జీ.ఎస్.నాయుడు ఆధ్వర్యంలో ఇంధుకూరి సత్తిబాబు రాజు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి రిజిస్ట్రేషన్ చేస్తూ, కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ప్రజలకు మినీ మేనిఫెస్టో పథకాల గురించి వివరించారు. ప్రతీ క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్ల పరిధిలో ఉన్న ఓటరు జాబితాలను పరిశీలించి దొంగ ఓట్లను గుర్తించాలని, టీడీపీ సానుభూతిపరుల ఓట్లను తొలగిస్తే, వాటిని మరల చేర్పించాలని సూచించారు. త్వరగా కొత్త ఓట్లపైన ప్రత్యేకంగా దృష్టి సారించాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు జీ.ఎస్.నాయుడు, కిల్తంపాలెం గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు ఇందుకూరి సత్తిబాబు రాజు, గ్రామ ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం బస్తాలకు పెట్రోలు పోసి నిప్పు
వాచ్‌మెన్ మేల్కొనడంతో తప్పిన పెనుముప్పు

విశాలాంధ్ర-వంగర : మండలంలో అరసాడ గ్రామంలో గత రాత్రి బెవర వెంకట్రావు కళ్ళంలో నిలువ ఉంచిన ధాన్య నిల్వలకు గ్రామానికి చెందిన వ్యక్తి పెట్రోలు పోసి నిప్పంటించారని ధాన్యం యజమాని ఆ గ్రామానికి చెందిన బెవర వెంకట రావు పోలీసులకు ఫిర్యాదు చేశారు.నిప్పు పెట్టిన వెంటనే కల్లంలో ఉన్నటువంటి వ్యక్తి మెల్కొనక పోతే పెనుముప్పు తప్పిందని చెప్పక తప్పదు. అనుమానాస్పద వ్యక్తిఅయిన వైసీపీ పార్టీ కి చెందిన వ్యక్తి బస్తాలకు పెట్రోలు పోసి నిప్పంటించారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మంటల్లో సుమారుగా 50బస్తాల వరకూ ధాన్యం బస్తాలు అగ్నికి ఆహు తయ్యాయని ఫిర్యాదు లో పేర్కొన్నారు. దాన్యానికి నిప్పు పెట్టిన అసామికి, తనకుగత కొన్నాళ్లుగా తగవులున్నట్లు తెలిసింది. గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి పార్టీ నాయకుడు పెట్రోల్ పోసి దగ్ధం చేసేందుకు నిప్పు పెట్టిన సమయం లోఅప్పటికే కళ్ళంలో ఉన్న వాచ్మెన్ గమనించడంతో స్థానికుల సహాయంతో మంటలు పెద్దవి కాకముందే అదుపులోకి తీసుకు వచ్చారని దీంతో పెద్ద ప్రమాదమే తప్పిందనీ వెంకట రావు ఫిర్యాదులోపేర్కొన్నారు.కల్లంలో అవ్యక్తి ధాన్యం బస్తాలు కు పెట్రోలుపోసి,నిప్పు పెట్టిన వెంటనే చూసుండ క పోతే మొత్తం ఆకల్లంలో ఉన్నటువంటి సుమారుగా 700 వరకూ ధాన్యం బస్తాలు అగ్నికి అహుతయ్యే వనీ బెవ ర వెంకటరావు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో పెద్ద మనిషిగా ఉన్నటువంటి వ్యక్తి అయి ఉండి గ్రామంలో ఇటువంటి పనులు చేయడంతో గ్రామస్తులు ఆయన పై మండిపడుతున్నారు.

చేనేత కార్మికులను ఆదుకోవాలి : మేయర్ విజయలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: చేనేత వస్తువులను, చేనేత కార్మికులను ఆదుకోవాల్సిన అవసరం అందరి పైన ఉందని నగర మేయర్ విజయలక్ష్మి అభిప్రాయపడ్డారు. సోమవారం స్థానిక లైన్స్ కమ్యూనిటీ హాల్లో శ్రీ కళా చేనేత హస్తకళ ప్రదర్శనను ఆమె ప్రారంభించారు.అక్కడ ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్ళను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరంలో చేనేత వస్తువులు, వస్త్రాల ప్రదర్శన మరియు అమ్మకాలను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పరిష్కరించుకుని నగరంలో ఇటువంటి ప్రదర్శనశాల ఏర్పాటు చేయడం ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా చేనేత కార్మికులను ఆదుకోవాలన్న ఉద్దేశంతో వారు తయారు చేసిన వివిధ రకాల ఉత్పత్తులను ప్రజలు విరివిగా కొనుగోలు చేసుకోవాలని చెప్పారు. ఆనాడు గాంధీజీ చేనేత వస్త్రాలను మాత్రమే వినియోగించి విస్తృత ప్రచారం కల్పించారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేనేత కార్మికులను ఆదుకుంటున్న పరిస్థితిని మనకి విదితమేనని చెప్పారు. ఎగ్జిబిషన్ ఇంచార్జ్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ వివిధ జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి చేనేత వస్త్రాలు, వస్తువులను విక్రయానికి సిద్ధం చేసినట్లు చెప్పారు. జనవరి 16వ తేదీ వరకు మాత్రమే ఈ ప్రదర్శన ఉంటుందని తెలిపారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియాది కీలకపాత్ర : జిల్లా ఎస్ పి దీపిక



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియాది కీలకపాత్ర అని జిల్లా ఎస్ పి దీపిక అన్నారు. సోమవారం ఆమె ఛాంబర్లో వాజీచానల్ ఎండీ గణపతినీడి శ్రీనివాసరావుతో కలసి వాజీ చానల్ ప్రచురించిన నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ న్యాయమైన, నమ్మకమైన, పారదర్శక వార్తాప్రసారాలు అందించే మీడియా ఎప్పుడూ సమాజంలో ప్రధాన పాత్ర పోషించి దిశానిర్దేశం చేస్తుందని అన్నారు. ..

నగర అభివృద్ధి తో పాటు సంపూర్ణ పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగర అభివృద్ధి తో పాటు సంపూర్ణ పారిశుద్యానికి అధిక ప్రాధాన్యతిస్తున్నామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ఇందులో భాగంగానే సోమవారం గుణుపూరు పేట లో ఉన్న డంపింగ్ యార్డ్ వద్ద 15 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన బయో రెమిడీయేషన్ లెగ్గసి వేస్ట్ ల్యాండ్ పునరుద్ధరణ ప్రక్రియను ప్రారంభించారు. నగరంలో పేరుకుపోయిన చెత్తాచెదారాలను ప్రత్యేక పారిశుధ్య వాహనాలలో గుణుపూర్ పేటకు తరలించే విషయం అందరికీ తెలిసిందే. అయితే అక్కడ ఉన్న ప్రాంతాన్ని మరింత పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు, ఎప్పటి నుంచో పేరుకుపోయిన చెత్తాచెదారాలను వేరు చేసే బృహత్తర కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ అధికారులు చేపట్టారు. 15వ ఆర్థిక సంఘం నిధులు 15 కోట్ల రూపాయలు వెచ్చించి చెత్త వర్గీకరణ యంత్రాలతో పాటు భూమి చదును చేసే ప్రక్రియ నేటి నుండి ప్రారంభమైంది. ఈ సందర్భంగా విచ్చేసిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ లయా యాదవ్, కమిషనర్ ఆర్ శ్రీ రాములనాయుడు తదితరులు లెగ్గసి వేస్ట్ ల్యాండ్ ప్రక్రియ విధానాన్ని ఆశాంతం పరిశీలించారు. యంత్రాల పనితీరును గమనించారు. అవసరమైన సూచనలను చేశారు. అనంతరం మీడియాతో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ నగరాన్ని సంపూర్ణ పారిశుధ్యంగా తీర్చిదిద్దాలన్న ఆలోచనలతో అనేక విధానాలను అవలంబిస్తున్నామన్నారు. ఇప్పటికే నగరంలో సేకరించిన చెత్తను మధురవాడ వద్దనున్న రీసైకిలింగ్ కేంద్రాలకు తరలిస్తున్నామన్నారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సూచనలతో చెత్తను తరలించే వాహనాలను ఇప్పటికే ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రతి ఇంటికి వాహనాలు చేరుకొని చెత్తను సేకరిస్తున్నాయన్నారు. ప్రస్తుతం గుణుపూరు పేట వద్ద 16 ఎకరాల ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఉందన్నారు. ఇందు లో చెత్తను వర్గీకరించి భూమిని చదును చేసే ప్రక్రియ ప్రారంభం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇందుకోసం భారీ యంత్రాలను అక్కడ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చదును ప్రక్రియ పూర్తయిన తర్వాత 16 ఎకరాల స్థలం నగరపాలక సంస్థ ప్రత్యామ్నాయ వినియోగంలోకి తీసుకు రావచ్చునన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అలాగే ప్రజలు కూడా పారిశుధ్య విధానాలు అవలంబించడంలో మరింత అవగాహన పెంచుకో వాలన్నారు. నగరంలో కాలువలు పరిశుభ్రంగా ఉంచడంతో పందుల సంచారాన్ని గణనీయంగా తగ్గించగలిగామన్నారు. దాదాపు 90 శాతం పందులు నిర్మూలన అయినట్లుగా గమనించామన్నారు. నగర అభివృద్ధి తో పాటు పారిశుధ్య విధానానికి కూడా అధిక ప్రాధాన్యతిస్తున్నామని ఇందుకు ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, ఇన్చార్జి ఈఈ దక్షిణామూర్తి, ప్రజారోగ్య అధికారి డా.కొండపల్లి సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

జనం కోసం జగనన్న మళ్లీ అధికారంలోకి రావాలి

ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : జనం కోసం మళ్లీ జగనన్న అధికారంలోకి రావాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ఆకాంక్షించారు. సి.ఎం. జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని దృఢమైన సంకల్పంతో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు చేస్తున్న జయహో జగనన్న పాదయాత్రలో భాగంగా సోమవారం 41వ రోజు ఉదయం శ్రీబాలాజీ జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం ఈశ్వరయ్య కాలనీ గ్రామంలో గల మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద నుండి ఏర్పేడు మండలం జంగాలపల్లి గ్రామం నుండి పాదయాత్రను కుటుంబ సభ్యులు, అభిమానులు, నాయకులతో ఎమ్మెల్సీ రఘురాజు కొనసాగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ అభివృద్ధి విప్లవం కొనసాగేందుకు మడం తిప్పని యోధుడు, మాటతప్పని నిజమైన ప్రజానాయకుడైన జగన్ ఒక్కరే కావాలని, జనం కోసం అన్న మళ్లీ అధికారంలోకి రావాలి అని, మళ్ళీ మన రాష్ట్రానికి జగనన్నే ముఖ్యమంత్రి కావాలనే సంకల్పంతో తాను తన నివాసం బొద్దవర నుండి తిరుమలకు సుమారు 820 కిలోమీటర్లు 43 రోజులపాటు కాలినడకన వస్తాననే సంకల్పంతో ఈనెల 08వ తేదీ బుధవారం మధ్యాహ్నం బయల్దేరినట్టు తెలిపారు. గడిచిన నాలుగున్నరేళ్ళుగా దేశానికే రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. అభివృద్ధి.. సంక్షేమం రెండు కళ్లుగా సీఎం జగన్ అత్యుత్తమ నాయకుడిగా ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. వృద్ధులకు పింఛన్లు, పేదలకు రేషన్ మొదలుకుని అన్ని సంక్షేమ ఫలాలను ప్రజల ముంగిటకు తీసుకువచ్చిన ఏకైక సీఎం జగన్ అన్నారు. కుల, మత, ప్రాంతీయ విభేదాలకు తావులే కుండా అవినీతి రహిత పారద ర్శకంగా సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నా యని చెప్పారు. యువతకు ఉపాధి కల్పన, రైతు భరోసా, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, జగనన్న విద్యా దీవెన, విద్యాకానుక, అమ్మఒడి, మత్స్యకార భరోసా, కాపు నేస్తం, అగ్రకులాల్లోని పేదలకు ప్రత్యేక కార్పొరేషన్ల ద్వారా అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారన్నారు. గ్రామ, వార్డు సచివాల యాల వ్యవస్థ దేశానికే తలమానికంగా నిలిచిందన్నారు. సంక్షేమ పథకాలు ఏవైనా సరే కొనసాగాలంటే జగనే కావాలి. జగనే రావాలని, అన్ని వర్గాలకు ఆపన్న హస్తం అందించి అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా నడుస్తున్న జగన్ అన్న మన కోసం మళ్ళీ రావాలని తాను కోరుకుంటున్నట్లు తెలిపారు. తన పాదయాత్రకు సంఘీ భావం తెలిపిన స్థానిక ఎమ్మెల్యే, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఎమ్మెల్సీ రఘురాజు వెంట ఎస్.కోట వైస్ ఎంపీపీ సుధారాజు, సర్పంచ్ జి.సంతోషికుమారి, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, నాయకులు ఉన్నారు.

నిర్మాణంలో స్థిరత్వం, నికర-జీరో పరిగణనలు అనే అంశాలు కీలకం

ఎంవీజీఆర్ సివిల్ డిపార్ట్‌మెంట్‌లో అటల్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

విశాలాంధ్ర-డెంకాడ: డిపార్ట్‌మెంట్ ఆఫ్ సివిల్ ఇంజినీరింగ్, ఎం.వి.జి.ఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (ఎ), విజయనగరం స్థిరమైన పదార్థాలు మరియు నిర్మాణ పద్ధతులు: ప్రస్తుత పద్ధతులు, భవిష్యత్తు ట్రెండ్‌లపై ఏ.ఐ.సి.టి.ఈ చే స్పాన్సర్ చేయబడిన 6-రోజుల అటల్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తోంది. సోమవారం జరిగిన ఈ 6 రోజుల అటల్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ప్రారంభోత్సవ కార్యక్రమానికి హైదరాబాద్ ఐ.ఐ.టి ప్రొఫెసర్ డా. కె.వి.ఎల్ సుబ్రమణ్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సభను ఉద్దేశించి కె.వి.ఎల్ సుబ్రమణ్యం మాట్లాడుతూ, భారతదేశ ఆర్థిక వృద్ధిని నావిగేట్ చేయ డంలో, "నిర్మాణంలో స్థిరత్వం మరియు నికర-జీరో పరిగణనలు" అనే అంశం చాలా కీలకమైనదని వివరించారు. ఈ సంభాషణ ఆర్థిక పురోగతి మరియు పర్యావరణ సారథ్యం మధ్య సహజీవనాన్ని గుర్తిస్తూ పర్యావరణ అనుకూల నిర్మాణ సాంకేతికతల వైపు పరివర్తనాత్మక మార్పును కోరింది. కార్బన్ న్యూట్రాలిటీకి ప్రాధాన్యత ఇవ్వడం మరియు నిర్మాణ సామగ్రిలో మూర్తీభవించిన శక్తిని తగ్గించడం పర్యావరణ ఆవశ్యకత మాత్రమే కాకుండా ఆర్థిక స్థితిస్థాపకత కోసం ఒక వ్యూహాత్మక చర్యగా మారుతుందని చెప్పారు. ఈ ప్రారంభ చర్చ వినూత్న, సహకార మరియు స్థిరమైన అభ్యాసాలకు నిబద్ధతను సూచిస్తుంది, భారతదేశం యొక్క శ్రేయస్సు బాధ్యతాయుతమైన అభివృద్ధి మరియు పర్యావరణ సమతుల్యతతో ముడిపడి ఉన్న భవిష్యత్తును నొక్కి చెబుతుందని పేర్కొన్నారు. ప్రొఫెసర్ బ్రజేష్ దూబే, ఐ.ఐ.టి ఖరగ్‌పూర్‌టీ ప్రొఫెసర్ మొహమ్మద్, ఐ.ఐ.టి బాంబేటీ ప్రొఫెసర్ ఎస్ శంకర్, వరంగల్‌టీ ప్రొఫెసర్ సూర్య ప్రకాష్, ఐ.ఐ.టి హైదరాబాద్‌టీ దాసం కిషోర్ కుమార్, ఎల్ అండ్ టి చెన్నై, కూడా ఈ 6-రోజుల ఎఫ్‌డిఎఫ్ కార్యక్రమంలో ఉపన్యాసాలు ఇవ్వడానికి ఆహ్వానించబడ్డారు. సెంట్రల్ పాలిటెక్నిక్ కాలేజ్ త్రివేండ్రం, మెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ (నాసిక్)టీ జే ఎ (టెక్కలి)టీ డైట్ (అనకాపల్లి)టీ డిఎస్‌ఆర వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల (గుంటూరు)టీ విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (వీఎన్‌కేపీ) నుండి సుమారు 30 మంది ఫ్యాకల్టీ పార్టిసిపెంట్స్ మరియు రీసెర్చ్ స్కాలర్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొ న్నారు. ప్రొఫెసర్ శేఖర్, వైస్ ప్రిన్సిపాల్- ఎం.వి.జి.ఆర్‌టీ ప్రొఫెసర్ పి.మార్కండేయ రాజు, కోఆర్డినేటర్‌టీ డా. మురళీ సాగర్ వర్మ సాగి, కన్వీనర్, కార్యక్రమంలో సివిల్ ఇంజినీరింగ్ అధ్యాపకులు, పీజీ విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం ఘనత వైసీపీదే

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రాష్ట్రంలో పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్య పరంగా కార్పొరేట్ సేవలను ఉచితంగా అందించే బృహత్తర కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని నగర మేయర్ విజయలక్ష్మి అన్నారు. సోమవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆరోగ్యశ్రీలో సమూల మార్పులు తీసుకొచ్చే విషయమై సమగ్రమైన సమాచారాన్ని ప్రజా ప్రతినిధులకు, అధికారులకు అందించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మేయర్ విజయలక్ష్మి అనంతరం ఆరోగ్యశ్రీ వివరాలను వెల్లడించారు. వైయస్సార్ ఆరోగ్యశ్రీకి మరిన్ని మెరుగులు దిద్ది మరింత బలోపేతం చేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. ఈ పథకం కింద 25 లక్షల రూపాయల ఉచిత ఆరోగ్య సేవలు అందించడం తోపాటు స్మార్ట్ కార్డుల జారీ ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు దిక్సూచిగా నిలవనున్న ఆరోగ్యశ్రీ యాప్ ప్రతి ఇంట సెల్ఫోన్లో నిక్షిప్తమయ్యే విధంగా కార్యాచరణ రూపొందించారన్నారు. ఇందుకోసం డివిజన్ స్థాయిలో కార్యదర్శులు, ముఖ్యంగా ఉమెన్ ప్రొటెక్షన్ కార్యదర్శులు ప్రజలలో విస్తృత అవగాహన తీసుకురావాలని చెప్పారు. తద్వారా ప్రజలకు మంచి జరుగుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. సమావేశంలో కమిషనర్ ఆర్ శ్రీరాముల నాయుడు, సహాయ కమిషనర్ ప్రసాదరావు, డిప్యూటీ మేయర్ ముచ్చులయా యాదవ్, ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్, కార్పొరేటర్లు కంటుభుక్త తవిటి రాజు, మారోజు శ్రీనివాసరావు, ధనలక్ష్మి ,వివిధి డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.

పెదంకలంలో ఏపీకి సీఎం జగన్మోహన్ రెడ్డి ఎందుకుకావాలంటే కార్యక్రమం

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని పెదంకలం గ్రామసచివాలయంలో సోమవారం సాయంత్రం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జోగారావు పాల్గొని ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు.రానున్న సాదారణ ఎన్నికలలో వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి ను గెలిపించాలని కోరారు.సచివాలయంఎదుట అభివృద్ధి, సంక్షేమం పనులకు సంబంధించి డిజిటల్ ఫ్లైన్ బోర్డును ఎమ్మెల్యే జోగారావు, ఎంపిపి బలగ రవనమ్మశ్రీరాములు, జెడ్పీటీసీ మామిడి బాబ్జి, మండలపార్టీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, ఎంపిడిఓ ప్రసాద్,ఈఓపిఆర్డీ కుమార్ వర్మ, పెదంకలం, కృష్ణరాయపురం, సుమిత్ర పురం, సర్పంచులు బలగ శ్రీనివాసరావు, గునుపూరు అన్నం నాయుడు, బొత్స ఉమా ,సచివాలయం సిబ్బంది, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు పాల్గొని ప్రారంభంచేశారు.ఈకార్యక్రమంలో సచివాలయం సిబ్బంది,వాలంటీర్లు ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు.అక్కడనుండి వీదులలో నినాదాలు చేస్తూ ప్రధాన రోడ్డుకు చేరుకున్నారు. ప్రధాన రోడ్డుపై ఏర్పాటుచేసిన వైఎస్సార్సీపీ జెండాను నాయకులు ఎగురవేసారు. ఇంటింటికీ వెళ్లి కార్యక్రమ ఆవశ్యకత గురించి వివరించారు. వివిధ పథకాల ద్వారా గత నాలుగున్నర ఏళ్లలో డిబిటి, నాన్ డిబిటి ద్వారా25.55 కోట్లరూపాయల పథకాలను లబ్దిదారులకు అందించినట్లు తెలిపారు.అనంతరం ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి కరపత్రాలు పంపిణీ చేశారు. గడచిన నాలుగున్నరేళ్ళ కాలంలో సిఎం జగన్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గూర్చి వివరించారు.రానున్న ఎన్నికలలో వైఎస్సార్సీపీ విజయంకోసం అంతా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.సర్పంచ్ శ్రీనివాసరావు కార్యక్రమ ఉద్దేశ్యాన్ని వివరించారు.ఈకార్యక్రమంలో నాయకులు పోల ఈశ్వరనారాయణ ,కొట్నాన రత్నాకర్, ఆర్వీ పార్థసారథి, ఎన్ రామకృష్ణ, వెంకటప్పలనాయుడు, రెడ్డి అప్పల నాయుడు, గుజ్జల దాసు,బుడితి గౌరునాయుడు, బుడితి ముకుంద, ఎగిరెడ్డి గోపాల్,కురమాన శ్రీనివాసరావు, ఎన్ కిరణ్ కుమార్, కె సింహాచలం,దాసరి సింహాచలందాసు, లక్ష్మణరావు, రాధాకృష్ణ, నాయకులు, కన్వీనర్లు, గృహసారథులు,కార్యకర్తలు అభిమానులు, వాలంటీర్లు ,గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల కొనసాగింపునకు వైసిపిని ఆదరించాలి : బడ్డుకొండ

విశాలాంధ్ర-నెల్లిమర్ల: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వచ్చే సార్వత్రిక ఎన్నికలలో వైసిపిని ఆదరించాలని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు కోరారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి ఏడో వార్డులో వైసిపి అధ్యక్షులు చిక్కాల సాంబశివరావు ఆధ్వర్యంలో సోమవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. కులమతాలు పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు. పారదర్శక పాలన వైసిపికే సాధ్యమని చెప్పారు. సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లుగా భావించి రాష్ట్రంలో పాలన సాగుతుందని చెప్పారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, కౌన్సిలర్లు మైపాడ ప్రసాద్, చిక్కాల సంతోష్ కుమార్, మొయిద శ్రీనివాసరావు, జెసిఎస్ కన్వీనర్ మజ్జి గణేష్, నాయకులు బూర సత్యనారాయణ, నౌపాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ...

రామతీర్థం దేవస్థానానికి హుండీల ద్వారా రూ.29.87 లక్షలు ఆదాయం

విశాలాంధ్ర-నెల్లిమర్ల: పవిత్ర పుణ్యక్షేత్రం రామతీర్థం దేవస్థానం హుండీల లెక్కింపు సోమవారం నిర్వహించారు. హుండీల ద్వారా రామస్వామికి రూ.29, 87, 349 ఆదాయం లభించిందని ఇఓ కిషోర్ కుమార్ వెల్లడించారు. నాలుగు నెలలకు సంబంధించి హుండీల ద్వారా ఈ ఆదాయం లభించినట్లు చెప్పారు. దేవాదాయ శాఖ తనిఖీదారు పివి లక్ష్మి పర్యవేక్షణలో ఈ హుండీల లెక్కింపు నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు దాట్ల సత్యనారాయణ రాజు, బూర్లే సత్యం, దేవాలయం సిబ్బంది, పోలీసులు, శ్రీవారి సేవా సంఘాలు పాల్గొన్నాయి.

ఘనంగా సుబ్రహ్మణ్య షష్టి

విశాలాంధ్ర-జామి: మండలంలోని పలు గ్రామాలలో సుబ్రహ్మణ్య షష్టిని భక్తులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. జామిలోని శ్రీపైడితల్లెమ్మ ఆలయ సముధాయంలో ఉన్న శ్రీవల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

విశాలాంధ్ర-దత్తిరాజేరు : మండలంలో గల దత్తి, వంగర, మరడాం, టి. బూర్జివలస, కే. కృష్ణాపురం గ్రామాలలో సోమవారం రైతు భరోసా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభోత్సవం చేసారు. సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు రాపాక కృష్ణార్జున మాట్లాడుతూ ప్రభుత్వం అదేశాలు మేరకు పూర్తి స్థాయిలో రైతులకు ఈ కేంద్రాల ద్వారా ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మంత్రి అప్పలనాయుడు, జిల్లా టెలికాం డైరెక్టర్ దత్తి చిరంజీవి, పిఎసిఎస్ అధ్యక్షులు సుమల శ్రీనివాసరావు, సర్పంచులు మంత్రి క్రాంతి కుమార్, పోతల రామలక్ష్మి, ఎంపీటీసీ కొన్న లక్ష్మి, వైసిపి నాయకులు పోతల శంకర్రావు, కొన్న కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఐక్య క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పట్టణంలో కంటోన్మెంట్ వద్ద ఉన్న సి.ఎస్.ఐ చర్చ్ గ్రౌండ్లో మంగళవారం ఐక్య క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తున్నట్లు డాక్టర్ విజయకుమార్ శర్మ, డాక్టర్ పి ప్రేమానందం, రెవరెండ్ ఎస్ మధు, డాక్టర్ బి ఉదయ్ చంద్ర, బిషప్ ఎం పాల్సన్, డి ఎలిషాలు తెలియజేశారు. ఈ మేరకు సోమవారం చర్చి ఆవరణలో విలేకరుల సమావేశంలో వీటికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జుహాని హాలో నన్ ముఖ్య వర్తమానికులుగా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు. వీరితోపాటు జిల్లా ప్రజా ప్రతినిధులు అధికారులు పాస్టర్స్, మిషనరీలు, ఫెల్లోషిప్ ప్రతినిధులు హాజరై దివ్య సందేశాన్ని తెలియజేయునున్నారు. కావున జిల్లా వ్యాప్తంగా ఉండే క్రైస్తవ సోదరులు క్రిస్మస్ వేడుకలకు హాజరు కావాలన్నారు.

వినతులను సకాలంలో పరిష్కరించాలి

జాయింట్ కలెక్టర్ గోవిందరావు

విశాలాంధ్ర- పార్వతీపురం: జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన విన తులను సకాలంలో పరిష్కరించాలని జాయింటు కలెక్టరు ఆర్. గోవిందరావు తెలిపారు. సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జాయింటు కలెక్టరు ఆర్. గోవిందరావు, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు, కె.ఆర్.సి.సి. డిప్యూటీ కలెక్టరు కేశవనాయుడులతో కలిసి ప్రజలనుండ వినతులను స్వీకరించారు. ప్రజల నుండి వచ్చిన వినతుల పరిష్కారానికై సంబంధిత అధికారులతో మాట్లాడి సకాలంలో పరిష్కరించాలని తెలిపారు.జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ప్రజలు సామాజిక, వ్యక్తిగత అంశాలపై 200 అర్జీలు అందజేసారని తెలిపారు.ఈసమావేశంలో జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్ శివ ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్, బి. సి వెల్ఫేర్ అధికారి ఎస్. కృష్ణ, ఏ డి సర్వే కె. రాజకుమార్, జిల్లా ప్రణాళికా అధికారి పి. వీర రాజు, జిల్లా విపత్తు స్పందన అధికారి కె.శ్రీను వాస బాబు, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలలో నగరానికి చెందిన క్రీడాకారులు పతకాలపై కోలగట్ల ప్రశంస

విశాలాంధ్ర-విజయ నగరం టౌన్: రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలలో నగరానికి చెందిన క్రీడాకారులు రెండు స్వర్ణ, 3 రజిత, ఐదు కాంశ్య పథకాలను సాధించడం ఎంతో ఆనందంగా ఉందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అభినందించారు. సోమవారం విజేతలైన క్రీడాకారులు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామిని కలిశారు. ఈ సందర్భంగా పథకాలు సాధించిన క్రీడాకారులను ప్రత్యేకంగా ఆయన అభినందించి,శుభాకాంక్షలు తెలిపారు. మరింత ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో కూడా పథకాలను సాధించాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా బాక్సింగ్ చీఫ్ కోచ్ సీతారాం మాట్లాడుతూ ఈ మధ్య జరిగిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలలో 10 పథకాలను నగర క్రీడాకారులు సొంతం చేసుకున్నారన్నారు. అండర్ 14, 17, 19 బాల బాలికలకు బాక్సింగ్ పోటీలు జరిగాయన్నారు. ఈ పోటీలలో బి బాల కుమార్, శశాంక్ నాయుడు స్వర్ణ పథకాలను సాధించారన్నారు. జాతీయ స్థాయిలో జరగనున్న బాక్సింగ్ పోటీలకు ఎంపికయ్యారని చెప్పారు. 26వ తేదీన చండీగఢ్ లో ఆల్ ఇండియా యూనివర్సిటీ స్థాయిలో పి. శామ్యూల్ ,ప్రభాస్ వర్ధన్ ఎంపికయ్యారని చెప్పారు. తమ క్రీడాకారులకు, బాక్సింగ్ క్రీడాభివృద్ధికి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ఎంతగానో ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాక్సింగ్ కోచ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.